క్లుప్తంగా

సీఎం స్వగృహంలో కాళేశ్వరం అర్చకుడు



కాళేశ్వరం: విజయదశమి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన ఆయుధ పూజలో మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం అర్చకుడు వెల్ది శరత్‌చంద్రశర్మ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పూజతంతు నిర్వహించిన సీఎంకు ఆశీర్వచనం చేసినట్లు అర్చకుడు తెలిపారు.

ఆర్థిక సాయం



చిట్యాల: మండల కేంద్రానికి చెందిన బుర్ర మహేష్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామ యువకులు కలిసి ఆదివారం రూ.32వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువకులు కట్కూరి నరేందర్, నేపాలి రాకేష్, బండి రాజు, బుర్ర శ్రీనివాస్, బుర్ర లక్ష్మన్, చిలుముల శ్రీనివాస్, గంగాధరి శ్రీనివాస్, శ్రీధర్, రాజ్‌మహ్మద్, తదితరులు ఉన్నారు.

‘సిరికొండ’ జన్మదిన వేడుకలు



సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని పలు మండలాల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఎమ్మెల్సీని కలిసిన నాయకులు



భూపాలపల్లి రూరల్: శాసనమండలి ప్రతిపక్ష నేతగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ మధుసూదనాచారిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చారిని కలిన వారిలో టీబీజీకేఎస్ నాయకులతో పాటురామచందర్, శశికాంత్, అనిల్, లక్ష్మణ్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

చిల్పూల: చింతలపల్లిలో జమ్మి పూజలో పాల్గొన్న సీఐ మల్లేశ్



రేగొండ: ఆయుధపూజ అనంతరం పోలీసులు



టేకుమట్ల: ఆయుధ పూజ నిర్వహిస్తున్న పోలీసులు



కొత్తపల్లిగోరిలో స్నేహయూత్ ఆధ్వర్యంలో రావణవధ



విజయదశమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శనివారం విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు ఆయుధపూజ నిర్వహించారు. గ్రామాల్లో ఆయుధ పూజ, జమ్మి పూజ, రావణాసురవధను ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఒకరికొకరు జమ్మి ఆకును ఇచ్చిపుచ్చుకొని అలయ్ బలయ్ చేసుకున్నారు. ఉత్సవాల వద్ద అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్



కాళేశ్వరం: రామాలయం నుంచి ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న భక్తులు



మొగుళ్లపల్లి: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ నిర్వహిస్తున్న ఎస్సై ప్రకాశ్



కాటారం: పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ



కాళేశ్వరం: గోదావరి తీరం వద్ద పూజ నిర్వహిస్తున్న అర్చకులు



మల్హర్: షిర్డీ సాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



మల్హర్: ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై నరేశ్



కాటారంలో జమ్మిపూజలో పోలీసులు, గ్రామ పెద్దలు

మనసున్న మిత్రులు


- స్నేహితులకు అండగా పూర్వ విద్యార్థులు
- ఆర్థిక సాయం.. పాఠశాల అభివృద్ధికి కృషి
- సమ్మేళనం పేరిట కలయిక

చిట్యాల: బాల్యంలో తెలిసి తెలియని వయసులో ఒకే పాఠశాలలో చదువుకుని స్నేహితులయ్యారు. చదువు పూర్తి చేసుకుని పైచదువులకు వెళ్లి అనంతరం వేర్వేరు చోట్ల స్థిరపడ్డారు. కాగా ప్రస్తుతం చిన్ననాటి స్నేహాన్ని గుర్తు చేసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరిట అందరూ ఒకే చోట కలుసుకుటున్నారు. కష్ట సుఖాలను పంచుకుని స్నేహితుల కుటుంబాలకు తోడుగా నిలిచి ఆర్థికంగా ఆదుకుంటున్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా, మరికొందరు ప్రైవేట్, వివిధ నైపుణ్య రంగాలలో స్థిరపడ్డారు. చిన్నప్పుడు చదువుకున్న మిత్రులు వివిధ ప్రాంతాలలో ఉద్యోగ, వృత్తిరీత్యా అక్కడక్కడ స్థిరపడిన తన చిన్ననాటి స్నేహితులను కలుసుకునేందుకు వారి జ్ఞాపకాలను నెమరువేసుకునేలా పూర్వ సమ్మేళనాలను నిర్వహిస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పించి, బోధించిన ఉపాధ్యాయులను పాఠశాలకు గౌరవంగా ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానిస్తున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన తోటి స్నేహితుల కుటుంబాలకు చేదోడు వాదోడుగా మేమున్నమంటూ భరోసా కల్పిస్తూ ఆర్థికంగా ఆదుకుని అండగా నిలుస్తున్నారు. అలాగే చదువుకున్న పాఠశాలకు వారి సాయంగా తోచిన సాయం చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పాఠశాలలో ప్రతీ ఏటా పూర్వ విద్యార్థులు కలుసుకుని ఆర్థిక సాయంతోపాటు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ స్నేహితులకు అండగా నిలుస్తున్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు (ఫైల్)

- 2002–03 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు.. తోటి మిత్రుడు ఏలేటి రామయ్యపల్లికి చెందిన కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనికి రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రాము అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు రూ.50 వేలు అందించారు.
- 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 2019లో పాఠశాల ఆవరణం ముందు రూ.2 లక్షల నిధులతో రేకుల షెడ్డు వేశారు. అలాగే పూర్వ విద్యార్థుల కుటుంబాల సభ్యులకు సాయం అందించారు.
- 2001–02 బ్యాచ్‌కి చెందిన ముసాపూరి రమేశ్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందగా అతడి కుటుంబ సభ్యులకు 20వేలు, అలాగే అనారోగ్యంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న బండి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.30వేలు అందించారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.90 వేలతో కుర్చీలు, వాటర్ క్యాన్స్, విద్యార్థులకు క్రీడా సామగ్రి, వాటర్ ప్లాంట్‌ను రిపేరింగ్ చేయించారు.
- 1999–2000 బ్యాచ్ విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్, పోడియం, రెండు టేబుల్స్, ఎలక్ట్రికల్ బెల్, చైర్లు, తదితర వస్తువులు అందించారు. అలాగే గతంలో తోటి మిత్రులు అనారోగ్యంతో మృతి చెందగ ఐదుగురి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.75 వేల చొప్పున వారి పిల్లలకు ఫిక్సడ్ డిపాజిట్ చేయించారు. అలాగే ఈ మధ్య కాలంలో ఇద్దరు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.28 వేల చొప్పున ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.
- 1989–90 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రీ.శే.సంపేల్లి భీంరావు విగ్రహం ఏర్పాటు చేశారు. అలాగే మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు.
- 1990–91 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు పాఠశాల ముందు రూ.3లక్షల 50 వేలు నిధులతో డైనింగ్ హాల్ షెడ్డు వేశారు. అలాగే మృతి చెందిన కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించారు.
- 1997–98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో తాగు నీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.



పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫయర్



1990-91 బ్యాచ్ విద్యార్థులు నిర్మించిన డైనింగ్ హాల్

నేరనియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్యం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న పోలీసులు

కాటారం: నేరనియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర వహిస్తాయని సీఐ నాగార్జునరావు అన్నారు. మండలంలోని విలాసాగర్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం సీఐ నాగార్జునరావు, ఎస్సై మ్యాక అభినవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. నిందితులు, అనుమానితులను గుర్తించడంలో, కేసుల ఛేదనలో కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పూసాల శశికాంత్, అందె సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ఇటీవల అసిస్టెంట్ డైరెక్టర్ కార్పొరేట్ లా ఉద్యోగం సాధించిన భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం(న్యూ) తండాకు చెందిన అజ్మీరా బాలాజీని మాజీ సర్పంచ్ గుగులోతు మాన్‌సింగ్ జ్యోతి దంపతులతో పాటు లంబాడీ తండా ప్రజలు సన్మానించారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. యువత బాలాజీని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సెలక్ట్ అయిన గుగులోత్ శ్రీకాంత్‌ను కూడా సన్మానించారు. గ్రామస్తులు భూక్య గోపినాయక్, జైపాల్, తండా నాయకుడు జవర్‌లాల్ కుమార్, రాజన్న, నెహ్రూ, నవీన్, రవీందర్ పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామం వద్ద శనివారం కారు, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. వాజేడుకు చెందిన ట్రాక్టర్ గుమ్మడి దొడ్డి వైపు నుంచి వచ్చి జగన్నాథపురం వద్ద వాజేడు వైపునకు రావడానికి హైవేపై మలుపు తిరుగుతుంది. అదే సమయంలో చర్ల వైపు నుంచి అతి వేగంగా వస్తున్న కారు బలంగా ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. కారులో ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి.

వైభవంగా దుర్గామాత నిమజ్జనం

కాటారం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఆదివారం నిమజ్జనానికి తరలించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శోభయాత్ర చేపట్టి మహిళలు కోలాట నృత్యాలు చేస్తూ దుర్గామాతకు వీడ్కోలు పలికారు. అనంతరం కాళేశ్వరం తరలించి దుర్గామాతను త్రివేణి సంఘమంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సభ్యులు ఎంఎల్‌ఎస్ మూర్తి, బీరెల్లి అంజయ్య, వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, మేదరమెట్ల, మొట్లపల్లి, కొర్కిశాల గ్రామాల్లో శనివారం దుర్గామాతను వాడవాడల ఊరేగించారు. శివరామకృష్ణ భజన మండలి సభ్యులు చింతకింది నగేష్, మోటె శ్రీధర్ పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని నైన్‌పాక, జూకల్, జడలపేట, తదితర గ్రామాల్లో భక్తులు దుర్గామాత శోభయాత్ర నిర్వహించారు.



మొగుళ్లపల్లి: అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

అలాగే నైన్‌పాకలో దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు నేపాలి వేణు, ప్రభాకరాచార్యులు, సాయి కృష్ణ, గుండు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో భాగంగా ఊరేగింపు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు అమ్మవారి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి యువకులు, మహిళలు చిన్నా, పెద్ద తేడా లేకుండా మంగళ వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ, టపాసులు కాల్చుతూ కేరింతలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రతిమలను చలివాగులో, జమ్‌షేడ్‌బేగ్‌పేట వాగులో నిమజ్జనం చేశారు. ఊరేగింపు కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రూపిరెడ్డిపల్లిలో..



నైన్‌పాకలో పూజలు చేస్తున్న భక్తులు



చిట్యాలలో దుర్గామాత శోభాయాత్ర

ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్న చందర్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, నాయకులు చిలుకల రాయకొంరు, వేణు ఉన్నారు.

కోడి పందేల స్థావరాలపై దాడులు

కాటారం(మహాముత్తారం): మహాముత్తారం మండలం సింగారం గ్రామ శివారులో కోడిపందేల శిబిరంపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం సింగారంలో కోడిపందేలు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో పదిమందిని పట్టుకొని రూ.17500 స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. కోడిపందేలు ఆడుతున్న వారిని స్టేషన్‌కి తీసుకొచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కుదురుపల్లి టు మేడిగడ్డ బరాజ్ వరకు నిర్మాణం చేసిన ఎల్‌అండ్‌టీ రోడ్డులో బ్రాహ్మణపల్లి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయి యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సుదరశాలకు చెందిన చిట్యాల ప్రశాంత్(30) ఆదివారం సూరారంలోని అత్తగారింటికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. రాత్రి కావడంతో రోడ్డు సరిగ్గా లేకపోవడంతో అదుపు తప్పి సొమ్మసిల్లి పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి 108కు సమాచారం అందజేశారు. కానీ 108 వాహనాలు లేవని, గంటపాటు ఏవీ రావని నిర్లక్ష్యంగా వారు సమాదానం చెప్పడంతో ఓ రైతు ట్రాక్టర్‌పై క్షతగాత్రున్ని తీసుకొని మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు.